క్లుప్తంగా

ఉప సర్పంచ్‌కు సహకరించండి
– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : గతంలో ఉపసర్పంచ్‌గా ఉన్న బీరం రాఘవరెడ్డిలాగే ప్రస్తుతం ఉపసర్పంచ్ మండ్ల రమాదేవికి సహకరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సూచించారు. గోపవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కుదుర్చుకున్న ఒప్పందం మేరకు గతంలో ఉప సర్పంచ్‌గా బీరం రాఘవరెడ్డిని ఎన్నుకున్నామన్నారు. ఆయన పదవీకాలం పూర్తయిన తర్వాత ప్రస్తుతం మండ్ల రమాదేవిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు అందరూ ఉపసర్పంచ్‌కు సహకరించాలని కోరారు. మాజీ సర్పంచ్ దేవీ ప్రసాదరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గద్దా మోషా, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండయ్య, గ్రామ సచివాలయాల మండల ఇన్‌చార్జి ఓబయ్య యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గుంటూరు శేషేంద్ర శర్మ జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో శుక్రవారం యుగ కవి గుంటూరు శేషేంద్ర శర్మ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, నంద్యాల డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు కాటంరెడ్డి రామలింగారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు శ్రీనివాసులు, మధు, సుబ్రహ్మణ్యం, రాముడు తదితరులు పాల్గొన్నారు.

32 మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రొద్దుటూరు క్రైం : మండలంలోని కొర్రపాడు రోడ్డులో ఉన్న కేసీకెనాల్ వద్ద 32 మద్యం బాటిళ్లను రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. ఎస్‌ఐలు చిరంజీవి, శివప్రసాద్‌లు శుక్రవారం జీపులో కొర్రపాడు రోడ్డు వైపు వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు వారిని చూసి పారిపోయారు. వాళ్ల చేతిలో ఉన్న బ్యాగులను అక్కడే పడేసి కంప చెట్లలోకి వెళ్లిపోయారు. బ్యాగులను పరిశీలించగా అందులో 750 ఎంఎల్ కలిగిన 32 మద్యం బాటిళ్లు ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐలు తెలిపారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

పోరుమామిళ్ల : చదువుల తల్లి సరస్వతీదేవి జన్మనక్షత్రం మూలా నక్షత్రం కావడం వల్ల శుక్రవారం రామాయపల్లె ఎంపీపీ పాఠశాల ఆవరణలోని వాగ్దేవి సరస్వతీదేవి విగ్రహం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. జిల్లా ధర్మప్రచార మండలి సభ్యులు తుపాకుల శ్రీనివాసులు చిన్న పిల్లలకు పలకలు, నోటు పుస్తకాలు ఇచ్చి అక్షరాభ్యాసం చేశారు. తెలుగుపండిట్ రాణిరత్నప్రభ పాల్గొన్నారు.

ఐస్‌క్రీం పార్లర్ ప్రారంభం

ప్రొద్దుటూరు : వైఎంఆర్ కాలనీ ఎంట్రన్స్ వద్ద ఏర్పాటు చేసిన క్రీమ్ స్టోన్ ఐస్‌క్రీం పార్లర్‌ను శుక్రవారం సాయంత్రం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీపీ మెంబర్ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

గోపవరం : మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ పేర్కొన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. నాడు–నేడు, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, గడప గడపకు మన ప్రభుత్వం పనుల పురోగతిపై సమీక్షించారు. అసంపూర్తిగా జగనన్న ఇళ్ల నిర్మాణాలను డిసెంబర్ లోపు పూర్తి చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల పనుల పురోగతి ఆశాజనకంగా లేదని, దీనిపై దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ హసీనా, ఏఓ అరవిందనాయక్, ఎంఈఓ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మోటార్స్ షోరూం ప్రారంభం



కొనుగోలుదారుడికి ట్రాక్టర్ తాళాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

కడప కల్చరల్: ప్రొద్దుటూరు ఆటోనగర్‌లో శుక్రవారం శ్రీ రాఘవేంద్ర మోటార్స్ ఫర్గూసన్ ట్రాక్టర్ షోరూంను మైదుకూరు, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టఫే కంపెనీ డీలర్, డెవలప్‌మెంట్ నేషనల్ హెడ్‌నయీం, కల్మేకర్, జోనల్ మేనేజర్ సౌమిత్రి, శ్రీవాత్సవ, ఆర్‌ఎం శ్రీకాంత్, సుమంత్‌ధర్మలు కంపెనీ ప్రతినిధులుగా హాజరయ్యారు. షోరూం ప్రతినిధులు బొర్రా సాంబశివారెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మూలే సుధాకర్‌రెడ్డి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యాప్రదాయినీ...
సరస్వతీ నమోస్తుతే



ప్రొద్దుటూరు కల్చరల్: చెన్నకేశవాలయంలో సరస్వతీదేవి

విద్యాప్రదాయినీ సరస్వతీ నమోస్తుతే అంటూ అమ్మవారిని భక్తులు శరణు వేడారు. దేవీనవరాత్రుల్లో ఆరో రోజు శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. పలు ఆలయాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్‌వర్క్



దువ్వూరు : అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులు



ప్రొద్దుటూరు కల్చరల్ : శివాలయంలో సరస్వతీదేవి



సత్యనారాయణ స్వామి ఆలయంలో సరస్వతీదేవి



ప్రొద్దుటూరు కల్చరల్ : సరస్వతీదేవి రూపంలో వాసవీమాత



దువ్వూరు : సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు



మైదుకూరు: అమ్మవారిశాలలో శ్రీసరస్వతీదేవి అలంకారం



కలసపాడు: సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు




బ్రహ్మంగారిమఠం : శ్రీఈశ్వరీదేవిమఠంలో మహాలక్ష్మిదేవిగా..



బి.మఠం : అమ్మవారిశాలలో సరస్వతీదేవిగా..



పోరుమామిళ్ల : శ్రీ సరస్వతీదేవి అలంకారం



బద్వేలు అర్బన్ : సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు



బద్వేలు అర్బన్ : ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన



ప్రొద్దుటూరు కల్చరల్: దర్శించు కుంటున్న భక్తులు



ఖాజీపేట: బిందె సేవలో పాల్గొన్న యువకులు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ

వాసవీమాతను దర్శించుకున్న ఎంపీ



ఆర్యవైశ్య సభ ప్రతినిధులతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి దర్శించుకున్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆర్యవైశ్యసభ ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలకు సాదర స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించి అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని ఎంపీకి అందచేశారు. ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ రవీంద్రబాబు, సీవీ సురేష్ ఎంపీకి శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, టీటీడీ పాలక మండలి మాజీ కమిటీ మెంబర్ టంగుటూరు మారుతి ప్రసాద్, జేసీఎస్ జిల్లా కన్వీనర్ కల్లూరు నాగేంద్రరెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, ఇర్ఫాన్ బాష తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వరం

రాజుపాళెం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెలవలి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యేకు మండల ఇన్‌చార్జి ఎంపీపీ ఎస్‌ఏ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సుభాషిణి స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, సచివాలయాల కన్వీనర్ శేఖర్ రెడ్డి, సర్పంచ్ మహబూబ్ బాష పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఇంటింటికి వైద్యం
– ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

కాశినాయన : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటింటికి వైద్యసేవలు అందుతున్నాయని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గొంటువారిపల్లె సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరానిన ఎమ్మెల్సీ సందర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, ఎంపీడీఓ మైథిలి, తహసీల్దారు రామచంద్రుడు, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్, సర్పంచ్ పిచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రొద్దుటూరు క్రైం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శేఖర్‌యాదవ్ తెలిపారు. ఈశ్వరరెడ్డినగర్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గణేష్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు.

ప్రొద్దుటూరు అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ.2కోట్ల వ్యయంతో నిర్మించిన సిరిపురి కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించేందుకుగాను ప్రొద్దుటూరులో ప్రభుత్వ స్థలం లేని కారణంగా ప్రభుత్వం రూ.200 కోట్లు వెచ్చించి భూములు కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ భూముల్లో 24వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలను ఇచ్చారని తెలిపారు. ఎక్కడా లేని విధంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. పెన్నా బ్రిడ్జి నిర్మాణం, మార్కెట్ నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు ఇంటర్నల్ డ్రైనేజీ పనులు మంజూరయ్యాయన్నారు. అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆరు నెలలలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్యటించినప్పుడు గ్రామ పంచాయతీల్లో సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు. ప్రకాశ్ నగర్‌లో సొంత నిధులతో ఎమ్మెల్యే రోడ్లు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు నిర్మించేందుకు డీఎంఎఫ్, ఎస్‌ఆర్‌ఈజీఎస్ పథకాల ద్వారా రూ.5కోట్లు నిధులు మంజూరు చేయిస్తానని ఎంపీ తెలిపారు.

నిత్యం అభివృద్ధి కార్యక్రమాలే ..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో నిత్యం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. రూ.2 కోట్లతో నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్‌కు రూ.20లక్షలు అడ్వాన్స్‌తోపాటు రూ.లక్షా 80వేలు అద్దె వస్తుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, వార్డు కౌన్సిలర్ ఓబుళరెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టిబాబు పాల్గొన్నారు.

వివాద స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ

కలసపాడు : మండలంలోని సిద్ధమూర్తిపల్లె వద్ద మహానందిపల్లె గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 276, 278, 276–బి4 లలో 4.60 ఎకరాలు భూమి ఉంది. ఈ భూమిలో బుసికెనాగరత్నమ్మ, గుండంకీర్తిప్రియలకు 3.10 ఎకరాలు, లక్కాకులసాలమ్మకు 71 సెంట్లు, మరో నలుగురికి 71 సెంట్లు ఉంది. బుసికెనాగరత్నమ్మ తన 3.10 ఎకరాలు సబ్ డివిజన్ చేయాలని ఆర్డీఓకు గతంలో విన్నవించుకుంది. అప్పట్లో డివిజనల్ సర్వేయర్ కొలతలు వేసి హద్దులు చూపించారు. అయితే లక్కాకులసాలమ్మ కుమారుడైన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి లక్కాకులవెంకటేశ్వర్లు నాగరత్నమ్మ భూమిని కొంచెం ఆక్రమించాడు. దీంతో వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా శుక్రవారం ఆర్డీఓ ఆకులవెంకటరమణ వివాద స్థలాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించి అందరికి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. అలాగే సిద్ధమూర్తిపల్లె వద్ద పురాతన లింగమయ్య కొండస్వామి ముఖద్వారం నిర్మించే సమయంలో పక్క పొలం వారు అడ్డుకోవడం జరిగింది. ఈ విషయమై ఆర్డీఓ ఆ స్థలాన్ని పరిశీలించి సర్వే చేయించి సమస్యను పరిష్కరిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ఆయన వెంట తహసీల్దారు రవీంద్రారెడ్డి, మండల సర్వేయర్ శివకుమార్, వీఆర్‌ఓ చెంద్రాయుడు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
– ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంపై మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్, పూసలవాడ, రామాంజనేయనగర్, మహబూబ్‌నగర్, మడకలవారిపల్లె, ఆంజనేయనగర్, వల్లెరవారిపల్లె, శివానగర్ సచివాలయాలకు చెందిన నాయకులు, గృహసారధులు, బూత్‌కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఇచ్చిన హామీల్లో 98 శాతం హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నవంబర్ 1 నుండి ప్రారంభం కానున్న ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు వెళ్లి వివరించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు ఆయా వార్డుల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిశాలలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్ : స్థానిక అమ్మవారిశాలలో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు శుక్రవారం పూజలు నిర్వహించారు. తొలుత ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

త్యాగమూర్తులను స్మరించుకోవాలి

ఆర్డీఓ ఆకులవెంకటరమణ



మాజీ సైనికుడిని సన్మానిస్తున్న ఆర్డీఓ వెంకటరమణ

బద్వేలు అర్బన్ : దేశ స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతిఒక్కరు స్మరించుకోవాలని ఆర్డీఓ ఆకులవెంకటరమణ పేర్కొన్నారు. నా దేశం – నా మట్టి కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం, హెచ్‌ఏఆర్‌డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాచపూడినాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ విద్యార్థులు, యువత దేశభక్తిని పెంపొందించుకుని సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం మాజీ సైనికులను సన్మానించారు. అలాగే కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి భారీ జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి కె.మణికంఠ, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ వినయ్‌చంద్రన్, ఎంపీడీఓ నూర్జహాన్, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, హెచ్‌ఏఆర్‌డీఎస్ సొసైటీ అధ్యక్షులు రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.